కథ

"ఫోను ఎవరూ ఎత్తడం లేదండీ!" మరోసారి ఫోను చేసి అన్నారు హోటల్ స్వీకరణ అధికారి.

"మరోసారి చేసి చూడకూడదూ?"

"వద్దండీ...మాటిమాటికీ ఫోనని, అదని, ఇదని ఇబ్బంది కలిగించకూడదని ప్రత్యేకంగా చెప్పేసి ఉన్నారండీ. ఒక అరగంట పోయాక చూద్దాం."

# ఇష్ట దానము



ఇంక అక్కడ నిల్చుని ప్రయోజనం లేదని తెలిసిన నేను ముందుకు కదిలాను.

ఎనిమిది సంవత్సరాల తర్వాత అక్కని చూడ బోతున్నా నన్న ఆనందంలో అంతవరకూ అణిగి ఉన్న ఆకలి తల ఎత్తింది.

కాఫీ, టిఫిన్ తీసుకోవాలి. తెల్లవారక ముందే ఇల్లు బయలుదేరాను కనుక ఏమీ తీసుకోలేదు. బయటకు నడిచాను. ఆ పంచ నక్షత్ర హోటల్లో టిఫిన్ తీసుకుంటే కనీసం రెండు వందలు ఆరిపోతాయి.

గబగబా ముందుకు నడిచి రోడ్డువారగా ఉన్న కాకా హోటల్లో దూరాను. ఇడ్లీ తీసుకుని బయటకు వచ్చాను.

హోటల్ ఉద్యోగస్థుల డ్యూటీ మారిపోయినట్టు ఉంది. అంతక్రితం కనబడిన మొహాలేవీ కనబడలేదు. అందరూ కొత్తవాళ్లే. అందమైన అమ్మాయిలు ఆంగ్లంలో మాట్లాడుతూ, అటూ ఇటూ తిరుగుతున్నారు. స్వీకరణ అధికారిణికి చెప్పాను... అక్కకి ఫోను చెయ్యాలని.

"రూమ్ నెంబర్?"

మళయాల మూలం: శ్రీ సి.వి. శ్రీరామన్

తెలుగు అనువాదం: ఎల్.ఆర్. స్వామి

"సరిగా తెలియదండీ."

"అలా అయితే ఎలాగండీ?" ఆమె మెత్తగా అడిగింది.

"హోటలు మొత్తం ప్రపంచ శాస్త్రవిజ్ఞాన సమ్మేళనానికి వచ్చినవారే కదండీ?"

నాకు ఏమనాలో తోచలేదు. హోటలుకి వచ్చి అడిగితే తెలుస్తుందిలే

అనుకున్నాను.

"ఆవిడ ఏ దేశంనుంచి వచ్చారు? పోనీ, అదైనా తెలుసా?"

"తెలుసు, ఆస్ట్రేలియా."

ఆమె గబగబా రిజిస్టర్ పేజీలు తిప్పింది; ఆ తరువాత అడిగింది: "ఆవిడ డాక్టర్ మోరిస్ స్మిత్ భార్యేనా?!"

"అవును, అవును." నేను ఆనందం దాచుకోలేకపోయాను.

"303లో ఉన్నారు." ఫోను నాకు అందిస్తూ అంది ఆమె "మాట్లాడండి."

"అక్కా! నేను బాబిని."

"నువ్వేంటిరా, బాబీ, ఆశ్చర్యంగా ఉందిరా. నే నిక్కడికి వచ్చానని నీకెలా తెలిసింది?"

నేను మాట్లాడలేక పోయాను. గొంతు జీరబోయింది. ఫోను పట్టుకుని అలా నిలబడిపోయాను. అలా నిలబడి అక్కమాటలు వింటూ ఉండాలని అనిపించింది నాకు. ఎంత వాత్సల్యం తొణికిస లాడుతోంది ఆ గొంతులో!"

"మాట్లాడవేంటిరా, బాబీ?"

"నువ్వు వస్తావేమోనని కనుక్కున్నా నక్కా...శాస్త్రజ్ఞుల సమ్మేళనం కదా..."

"నువ్వు రూముకు రారా!"

లిఫ్ట్ గురించి నేను ఆగలేదు. పరుగుతో మెట్లెక్కి అయిదో అంతస్తు చేరుకున్నాను.

గది బయటే నిలబడి ఉంది అక్క. నన్ను చూడగానే చేతిరుమాలుతో కళ్లు ఒత్తుకుంటూ పరుగెత్తుకొచ్చింది.

"ఎలా గున్నావురా, బాబీ!" అమాంతంగా నన్ను కౌగిలించుకుని ఏడుస్తూ అడిగింది అక్క.

నా కళ్లల్లో నీళ్లు నిండాయి. తన పొడుగుపాటి వేళ్లతో నా చెక్కిళ్లకు జారిన కన్నీటిని తుడిచింది. ఆ పొడుగుపాటి వేళ్లు చూడగానే అమ్మ గుర్తు కొచ్చింది నాకు.

"విమానాశ్రయంలో దిగంగానే తెలిసిందిరా నాకు ఇది కార్తీక మాసమని. ఈ గాలి చూడు...ఇది కార్తీక మాసపు గాలే. హోటలుకి రాగానే ఇంటికి రావాలనిపించిందిరా. పదకొండు గంటలకి టాక్సీ ఏర్పాటు చేసుకున్నాను."

"టాక్సీ ఎందుకక్కా...నేను కారు తెచ్చాను."

"కారు కొనేశావేంటిరా...వెరీ గుడ్!"

"టాక్సీ తెచ్చానక్కా!"

"లోపలికి రా, బావగార్ని కలవవద్దూ?!"

మేము లోపలికి వెళ్లాం. బావగారు తన లాప్‌టాప్‌లో ఏదో చేస్తున్నారు.

"గెస్ హూ హేజ్ కమ్ టు సీ అజ్."(మనని చూడడానికి ఎవ రొచ్చారో చూడండి.)

అతను లాప్‌టాప్‌నుంచి దృష్టి మళ్లించాడు. ఒకసారి నన్ను చూశారు. కళ్లు గట్టిగా మూసుకుని అన్నాడు- "నథింగ్ టు గెస్...హి ఈజ్ బాబీ."(ఆలోచించడాని కేమీ లేదు...బాబీయే.)

అతను లేచారు. నా వద్దకు వచ్చి కరచాలనం చేసి నవ్వారు. మళ్లీ తన లాప్‌టాప్‌మీదికి దృష్టికి మళ్లించాడు.

"బయట కూర్చుందాం రా!" అక్క బయటకు నడుస్తూ అంది.

బయట కుర్చీల్లో కూర్చున్నాం. అక్క మొహం ఆనందంతో వెలిగిపోవడం నేను గమనించాను.

"వాసంతీ, పిల్లలు ఎలా ఉన్నారురా? పిల్లలు ఇప్పుడు...?" అక్క అడిగింది.

"అమ్మాయి ఆరవ తరగతి. అబ్బాయేమో నాలుగు. మరి రాహుల్, లియోనా...?"


ద్వితీయ వార్షికోత్సవ సందర్భంగా

ఇమేజ్ హాస్పటల్స్ అమీర్‌పేట్, హైదరాబాదు

(Recognised by CGHS & ESI)

అందిస్తోంది

గుండె పరీక్ష (Heart Check-Up) Rs. ~~2395~~/- 999/-

మాస్టర్ హెల్త్ చెకప్ Rs. ~~2140~~/- 999/-

Note: Patient should come fasting along with old medical reports (if any)

M R I Scan
Rs. ~~6,000~~/-
2,950/-
• Open type
• No Claustrophobia

C T Scan
(Brain)
Rs. ~~2,000~~/-
1,100/-

Nuclear Scan
20% Discount
(Gamma Camera)
• All Studies with Isotopes
• Radio Iodine Therapy for Thyrotoxicosis

Mammography
(Breast Cancer detection)
Rs. ~~1,200~~/-
600/-

ఈ పథకం 31.05.2003 తో ముగుస్తుంది. వివరాలకు సంప్రదించండి: 98481 71794




IMAGE HOSPITALS
SUPER-SPECIALITY CENTRE
Ameerpet, Hyderabad-500073, A.P., India.
Ph: 23750000/55519999 Fax: 040-23746616.
www.imagehospitals.com e-mail: imagehospitals@rediffmail.com

IMAGE HOSPITALS

ISO 9001-2000 Certified Hospital

Image Communications

"రాహుల్ ఐర్లాండులో ఉన్నాడు. పోషక ఆహారాల గురించి పరిశోధన చేస్తున్నాడు. లియోనా మెల్‌బోర్న్ యూనివర్సిటీలో చదువుతోంది."

"ఇంటికి వెళ్దామక్కా...పిల్లలు నీ గురించి చూస్తూంటారు."

"ఇదుగో చీర కట్టుకుని వచ్చేస్తానురా."

అక్క లోపలికి వెళ్లింది. చాలా బాధ కలిగింది నాకు. ఒక్క తల్లి కన్న పిల్లలం మేము. ఇద్దరమూ విభిన్న ప్రపంచాలలో ఉన్నాము. అయిదేళ్లకో, పదేళ్లకో ఒకసారి, ఒకరోజు ఇలా కలుస్తున్నాము. ఏవో కబుర్లు చెప్పుకుంటున్నాము. కలిసినప్పుడల్లా అపరిచయం పెరుగుతూనే ఉంది.



చీర కట్టుకుని వచ్చింది అక్క. బాబ్ చేసిన జుట్టు అందంగా అమర్చుకుంది. చిన్నప్పుడు మోకాళ్లదాకా జుట్టు ఉండేది అక్కకి. ఆ జుట్టు చూసి ఊరిలో ఆడవారందరూ అసూయ పడేవారు.

"ఇదిగోరా ఈ బ్యాగందుకో." ఒక ప్లాస్టిక్ సంచీ నా కందిస్తూ అంది అక్క. "ఇది వాసంతికి, పిల్లలకీ. ఇంతకన్నా ఎక్కువ ఏమీ తేలేకపోయానురా."

సంచీ అందుకున్నాను. బావగారి వద్దకు వెళ్లి, "సీ...ఐ కేమ్ టు ఇన్వైట్ యూ, టు అవర్ హౌస్."(మిమ్మల్ని మా ఇంటికి పిలవడానికి వచ్చాను) అన్నాను.

"సారీ...ఐ కాంట్ కమ్" అంటూ, "సీ...వాట్ ఎ మెస్ ఐ యామ్ ఇన్."(నేను రాలేను...ఏ పరిస్థితిలో ఉన్నానో చూడు) అని బల్లమీద పడి ఉన్న కాగితాలు చూపిస్తూ అన్నాడు అతను.

***

"ఎంతసేపు పడుతుందిరా మన ఊరికి?" కారు ఎక్కుతూ అక్క అడిగింది.

"సుమారు రెండు గంటలు."

"ఈరోజు కార్తీక పౌర్ణమి కదూ...మన ఇంటి పెరటిలో ఉన్న మామిడిచెట్టుకింద కూర్చుని వెన్నెలని ఆస్వాదించాలని ఉందిరా."

కారు ఒక కిలోమీటరు దాటకముందే అక్క అంది: "కారు ఏ హోటలు దగ్గరైనా ఆపమనరా...నాకు మసాలాదోశ తినాలని ఉంది."

కారు ఒక హోటలువద్ద ఆగింది.

"నాకు ఆ రాయుడిగారి ఇల్లు గుర్తుకు వస్తే ఊరు రావాలని ఉండదురా." దోశ తింటూ అంది. "ఆ పెద్ద బంగళా...చుట్టూ పొలాలు, పక్కనుంచి చిన్న సందు, సందు కిరువైపులా గుడిసెలు....ఛీఛీ!"

"ఇప్పు డలా లేదులే, అక్కా, ఇంటివరకూ తారురోడ్డు ఉంది."

"రోడ్డే...!" అక్క గొంతులో వ్యంగ్యం తొంగిచూసింది. "సిటీలో రోడ్డే ఇలా గతుకులతో ఉంటే, మన ఊరి రోడ్డు..."

కారులో కూర్చుని ఒక చిన్న కునుకు తీసింది అక్క. మెలకువ రాగానే అడిగింది..."ఇంకెంత దూరం?"

"ఒక పావుగంట...చూడు ఈ రోడ్డువారగా ఉందే...అదే నీ పొలం. దిగి చూస్తావా?"

"అయితే, ఇప్పుడు నన్ను బురదలోకి దిగమంటావా? అయినా, నేను నీ కెన్నిసార్లు చెప్పలేదూ...ఆ పొలం తీసుకోమని?"

"తీసుకో, తీసుకో అంటే సరిపోతుందా?" నేను అడిగాను. "రాతకోతలు ఉండొద్దూ?"

"అవేవో నువ్వే చెయ్యవచ్చుగదా...నేను సంతకం పెట్టనన్నానా?"

కారు మలుపు తిరిగింది. "అటు చూడు...అదే రాయుడిగారి బంగళా." నేను అన్నాను. "ఆ బంగళాకి అటూ, ఇటూ పొలాలు ఉండేవి...గుర్తుందా?"

"ఎందుకు గుర్తు లేదూ?!"

"ఆ పొలాలన్నీ ఇప్పుడు కాలనీగా మారిపోయాయి."

"మరి రాయుడుగారు వాళ్లు?"

"ఎవరి వాటాలు వాళ్లు అమ్మేసుకుని పట్నం వెళ్లిపోయారు."

"మరి ఇన్ని మంచి బంగళాలు...?" అక్క అడిగింది.

"అవా? మొదటి ఇల్లు మనం వడ్రంగి అప్పలస్వామిది. వాడి కొడుకు దుబాయిలో వడ్రంగి పని చేస్తున్నాడు. ఆ పక్కది మన ఇంటికి వచ్చి కొబ్బరికాయలు, మామిడికాయలు కోసేవాడు...మీరాన్...వాడిది. వాడి కొడుకు సౌదీలో కూరగాయల వ్యాపారం చేస్తున్నాడు."

"కొద్దిగా మెల్లిగా వెళ్లమను." అక్క అంది. "ఇళ్లన్నీ చూడాలికదా?"

### వెంట తిప్పుకుంటూంది!

ఎవరినో కాదు, తన బాయ్ ఫ్రెండూ, 'జిస్మ్' హీరో జాన్ అబ్రహామ్‌ను. ఇటీవల హైదరాబాదులో జరిగిన ఓ చిత్రం షూటింగులకు బిపాశాబసు పద్మాలయాస్టూడియోస్‌కు వచ్చింది. ఆమె వెంట నమ్మినబంటులా, ఎంతో విశ్వాసపాత్రంగా ముంబయి నుంచి సెట్లకూ, అక్కడి నుంచి మేకప్ రూముకూ కూడా తెగతిరిగే జాన్‌కు 'లిటిల్ లాంబ్' అని యూనిట్టంతా పేరు పెట్టారట. జాన్ అందరితో బాగా మాట్లాడుతాడు కనుక మంచాడన్నార్ట కానీ నిర్మాతలే పాపం, ఇరకాటాన పడ్డారు.

ఎస్.

కారు వేగం తగ్గింది. ఒక ఇంటివద్ద కారు ఆపమంది. ఆ ఇల్లు అక్కని బాగా ఆకట్టుకున్నట్లుంది.

"చాలా బావుంది...ఈ ఇల్లెవరిది?"

"ఇదా...నీ స్నేహితురాలు రుక్మిణిది."

"రుక్మిణా...అది ఆ రాయుడిగారి డ్రైవరు కూతురు...!"

"అవును ఆమె. రుక్మిణి భర్త షార్జాలో డ్రైవరు."

కారు కదిలింది.

వీథి గుమ్మంవద్ద మా గురించి ఎదురుచూస్తూ నిలుచున్న వాసంతిని, పిల్లలని చూడగానే అక్క బావురుమని ఏడ్చేసింది. వాసంతిని, పిల్లలని కౌగలించుకుని తల నిమిరింది. అలా ఎంత సమయం గడిచిందో నాకు తెలియదు.

"మన ఇంటిలో మాత్రం ఏ మార్పూ లేదేమిటిరా?" ఇంటిలోపలికి రాగానే అడిగింది అక్క.

అమ్మా నాన్నల ఫొటోవద్ద కాసేపు నిలబడి కళ్లు ఒత్తుకుంది అక్క. ఒకసారి ఇల్లంతా కలియదిరిగి చూసింది. పిల్లలతోపాటు శివాలయానికి వెళ్లి వచ్చింది. వంటగదిలోకి వెళ్లి తన కేం కావాలో చెప్పింది.

"చూడు, వాసంతీ, నా గురించి ప్రత్యేకం ఏమీ చెయ్యవద్దు. ముద్దపప్పూ, పులుసు, కొద్దిగా గోంగూర పచ్చడీ...అంతే."

***

"అయితే, రాయుడిగారి కుటుంబం నాశనమై పోయిందన్నమాట." భోజనం చేస్తూ అంది అక్క. "రాయుడిగారి ఇద్దరు పిల్లలు నాతో చదివేవారు. వాళ్లకి ఎలాగుండే దనుకున్నావ్ పొగరు?!" అక్క తను తెచ్చుకున్న మినరల్ వాటర్ తాగుతూ అంది. "నాకు రుక్మిణిని చూడాలని ఉందిరా."

"అలాగేలే...సాయంత్రం వెళుదువుగాని."

"వెళ్లి వచ్చేస్తానురా." అక్క బయలుదేరుతూ అంది. తోడుగా మా పాప కూడా వెళ్లింది.

కాసేపు పోయాక పాప వచ్చేసి, "అత్త సాయంత్రం వస్తుందంట, నాన్నా" అంది.

***

అక్క ఇంటికి వచ్చేసరికి ప్రపంచానికి, సూర్యునికి ఉన్న బాంధవ్యం తెగిపోయి ఉంది. "రారా...చంద్రోదయం అవుతోంది చూద్దాం."

ఇద్దరం మామిడి చెట్టుకింద కూర్చున్నాం.

"ఇప్పుడు ఇక్కడ భూమికి మంచిరేటు ఉందటకదా...నా పొలం ఒక ఎకరం ఉంటుందా?"

"ఊc."

ఎక్కడో దాగిన చంద్రుడు పూర్ణచంద్రుడుగా బయటికి వచ్చాడు.

హఠాత్తుగా వెక్కివెక్కి ఏడ్చింది అక్క.

"ఏమైం దక్కా?" నేను కంగారుగా అడిగాను.

"ఏమీ కాలేదురా...ఏవో మా గొడవలు గుర్తు కొచ్చాయి." కళ్లు ఒత్తుకుని మా అక్క అడిగింది. "నిజం చెప్పు...నీకూ, వాసంతికీ ఏమీ గొడవలు లేవుకదా?"

"లేవా అంటే లేవనే చెప్పాలి." నేను ఒకసారి నిట్టూర్చాను. "సంసారం అన్నాక ఏవో గొడవలు ఉంటాయిలే. ఏవో అవసరాలు వచ్చి వాసంతి నగలు అన్నీ తాకట్టు పెట్టా నక్కా...గొడవంటూ వస్తే దానిగురించే."

"ఎంతకు తాకట్టు పెట్టావురా?!"

"పదిహేను వేలు."



## మహిళల చేతుల్లో తుపాకీలు!

మన దేశంలో కాదు లెండి. అమెరికాలో. ప్రస్తుతం అమెరికన్ మహిళలు. చేతుల్లో తుపాకీలు లేకుండా బయటికి అసలు కదలటం లేదు. అమెరికా జనాభాలోని పది శాతం మంది మహిళల దగ్గర తుపాకీలుంటున్నాయట. వాళ్లు ఎప్పుడూ వాటిని దగ్గరే వుంచుకుంటే కానీ తమకు భద్రత లేదనుకుంటున్నారు. దీనికి కారణాలు. పెరుగుతున్న కుటుంబకలహాలు. భార్యాభర్తల మధ్య చెలరేగుతున్న గొడవలు. మానవతుల్లో అధికమవుతున్న అభద్రతాభావాలే!

ఎస్.

"వదరా!" అక్క లేస్తూ అంది. "ఇక్కడ కూర్చుంటే అనవసరమైన విషయాలు గుర్తు కొస్తాయి."

ఇంట్లోకి నడిచాం.

"బాబీ! నేను రుక్మిణి ఇంటికి వెళ్లి పడుకుంటానురా." భోజనం పూర్తి కాగానే అంది అక్క. "ఇక్కడ టాయ్‌లెట్ అవీ బయటకదా. అక్కడ రుక్మిణి ఒక్కతేనట. మూడు గదుల్లోనూ ఏసీలు ఉన్నాయి."

"అయితే, పొద్దున్న టిఫిన్‌కి వచ్చెయ్యి." అక్కని రుక్మిణి ఇంట్లో దిగబెట్టి అన్నాను.

***

పొద్దున్నే వచ్చింది అక్క రుక్మిణి కారులో. రాగానే అంది: "బాబీ! నువ్వు నా గురించి టాక్సీ ఏర్పాటుచెయ్య నక్కర్లేదురా. లీవుకూడా పెట్టనక్కర్లేదు. రుక్మిణి నన్ను తీసుకెళతా నంది.

నాకు బాధ కలిగింది. అక్కతో మనస్ఫూర్తిగా మాట్లాడుకోనేలేదు. అప్పుడే వెళ్లిపోతోంది. హోటల్‌దాకా తీసుకెళితే మరికొంతసేపు అక్కతో గడపవచ్చుకదా అని ఆశించాను. కాని...

తన కిష్టమైన రవ్వదోశ తిన్నది అక్క. పిల్లల్ని మరీమరీ ముద్దు లాడింది. ఇష్టమైన వంటలు చేసిపెట్టినందుకు వాసంతిని మెచ్చుకుంది.

కారు కదిలింది. అక్క రావటమూ, వెళ్లటమూ ఒక కలలా కదిలిపోయింది. ఎంత ప్రయత్నించినా ఏడుపు ఆగలేదు నాకు. మనస్సు నిరుత్సాహ పడిపోయింది. ఆఫీసుకి వెళ్లాలని అనిపించలేదు. ఏమీ చెయ్యాలనికూడా అనిపించలేదు. అక్కగురించే ఆలోచిస్తూ కూర్చున్నాను.

వెలుతురు కొండ ఎక్కుతూండగా వచ్చింది రుక్మిణి.

"అక్క నీకు ఇది ఇమ్మంది." ఒక రెండు నోట్ల కట్టలు నా చేతిలో పెట్టి అంది రుక్మిణి. "పదిహేను వేలుంది. వాసంతి నగలేవో తాకట్టులో ఉన్నాయటకదా...విడిపించమంది."

నేను ఆశ్చర్యంగా రుక్మిణివైపు చూశాను.

"మీ అక్క పొలం నేను కొనేశాను." రుక్మిణి మళ్లీ అంది. "మంచి ధరే ఇచ్చానులే. సెంటుకి పాతికవేలు. అంతే కాదు; మొత్తం డబ్బు అమెరికన్ డాలర్లలో ఆస్ట్రేలియాలో అందేలా చేస్తాననికూడా ఒప్పుకున్నానులే."

నేను చెయ్యి చాపలేదు. ఒక శిలలా ఉండిపోయాను. ■